విజయ సింధూరము
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైదరాబాదు - ఏలూరు

ఆంధ్రపత్రిక

చెరకు ఎండు మెషినరి
రాం నారాయణ్ బెనర్జీ అండ్ సన్.
సోల్ ప్రొప్రయిటర్లు:
మదన్ మోహన్ బెనర్జీ పుత్రులు
సదానంద బెనర్జీ అండ్ బ్రదర్సు.
43, మదుసూదన్ పాల్ స్ట్రీట్, హౌరా.
చెరకు గడలు, ఎండు మెషినరీ,
వాటి భాగములు తయారుచేయు పేరొందిన ప్రథమ సంస్థ.
బయటి ఆర్డర్లు శీఘ్రముగాను శ్రద్ధగాను గమనింపబడును.

The Andhra Patrika, Madras } Regd. No. M. 1118 Vol. 35 No. 284 MONDAY 17th JANUARY 1949 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

కమ్యూనిస్టులతో రాజీ సాధ్యమేనని నాన్కింగ్ వర్గాల విశ్వాసం

చాంగ్ కైషేక్ రాజీనామా?

నాంకింగ్, జనవరి 15: జనరలిసిమో చాంగ్ కైషేక్ చైనా అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చినట్లు కొమింటాంగ్ వర్గములలో కొన్ని ఒక ప్రసక్తి వార్తను ప్రకటించుచున్నది.

కమ్యూనిస్టు చక్రబంధమున వున్న నాన్కింగ్ నగరసేనాని జనరల్ పూలోయి తిక్షణమే శాంతి సంప్రతింపులు జరుపుటకు ఆమోదించినాడు.

మావ్ట్సే-టంగ్ ఎదురు ప్రతిపాదనలపై చైనా మంత్రివర్గ సమాలోచనలు

రాజధానిపై దాడికి కమ్యూనిస్టు సేనల సన్నాహాలు

నాన్కింగ్, జనవరి 16: చాంగ్ కైషేక్ నూతన సంవత్సర శాంతిప్రతిపాదనలకు సమాధానంగా కమ్యూనిస్టులు మొన్న రేడియోద్వారా వెల్లడించిన షరతులను పరిశీలించేందుకు ప్రధాని డాక్టర్ సన్ ఫో నేడు తన మంత్రివర్గాన్ని సమావేశపరచుచున్నారు.

కుయింటాంగ్ పక్షంలో శాంతి వాంఛకలదని చాంగ్ కైషేక్ వాకీటాకీలో ఇవ్వనున్నారని, సంధి సంప్రతింపులు కొద్ది రోజుల్లోనే ప్రారంభం కాగలవని విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది. జనరలిసిమో చాంగ్ కైషేక్ నిన్న అనేకమంది [illegible] చైనా నాయకులతో సంప్రతింపులు జరిపెను. అనంతరం ప్రొఫెసర్ లిన్యుటాంగ్ రాయిటర్ విలేకరితో సంభాషిస్తూ కమ్యూనిస్టు షరతులు ప్రకటితమైన తరువాత శాంతి సమీపించగా తోచకున్నదనీ, యుద్ధనేరస్థులు ఎచ్చరణ మినహాయించితే మిగతా ఏడు షరతులు చైనా సమాధానకుశలురకు తెలియకేసెను. శాంతి సిద్ధాంతపరమైన ఆశలు కలిగియున్నారు.

చైనా కమ్యూనిస్టు నాయకుడు మావ్ట్సే టంగ్

చాంగ్ కైషేక్ ప్రతిపాదనలకు కమ్యూనిస్టులు చేసిన షరతులు ప్రతిపాదనలు మున్న రాత్రి మావ్ట్సే టంగ్ కేంద్ర ప్రకటన ద్వారా ముందుకు వచ్చినవి. అతి కీలకమైన ఈ ప్రకటనలో సంధిసంప్రతింపులకు ప్రాతిపదికగా ఎనిమిది షరతులు కమ్యూనిస్టు నాయకుడు పేర్కొనెను. యుద్ధ అపరాధులు శిక్షించుట ఈ షరతులలో మొదటిది. ఈ యుద్ధనేరస్థులలో చాంగ్ కైషేక్ కూడా ఉన్నట్లు ఇదివరకే కమ్యూనిస్టులు ప్రకటించి ఉన్నారు. మిగతా ఏడు షరతులు ఈ విధంగా ఉన్నవి:

1947 లో చైనా జాతీయ సభ ఆమోదించిన చైనా రాజ్యాంగం రద్దుకావాలి. ప్రస్తుత ప్రభుత్వవిధానం అంతరించాలి. ప్రజాస్వామిక సూత్రాలను అనుసరించి చేటి జాతీయసేన పునర్నిర్మాణం జరగాలి. ప్రతిపక్షశక్తుల భవనం ప్రజాయత్తం కావాలి. ఇప్పటి భూమి ఆవరకపు విధానాన్ని పూర్తిగా సంస్కరించాలి. పరాయి దేశాలకు చైనా అపేక్షుల విక్రయించిన అన్ని ఒడంబడికలు రద్దుకావాలి. ప్రజాస్వామిక ప్రభుత్వ నిర్మాణమునకు గాని ప్రతిఘాతకులు లేనట్టి ప్రజాపరిషత్తు సమావేశం కావాలి. ఈ సరిమత్తు ఏర్పరచే ప్రభుత్వానికి కేంద్ర, స్థానిక పరిపాలనాధికారం సంక్రమించాలి.

టీన్ట్సిన్ ఆక్రమణ

పాంకై, జనవరి 15: అనేక వారములుగా సాగిన టీన్ట్సిన్ ముట్టడి నిన్న అర్ధరాత్రితో ముగిసి నేడు కమ్యూనిస్టులు

(2-వ పేజీ చూడుడు)

"ఇండొనీషియా సమస్యా పరిష్కారానికి అమెరికా సూచనలు ఆచరణ సాధ్యంగావు"

డచ్ప్రభుత్వోద్యోగి ప్రకటన: నాలుగు రాజ్యాల ప్రతిపాదనలపై మండలి చర్చ

హేగ్, జనవరి 16: ఇండొనీషియా రాజకీయముల 'పునర్నిర్మాణానికి' అమెరికా రేపు భద్రతామండలిలో చేయనున్న ప్రతిపాదనలు ఎంతమాత్రమూ ఆచరణ సాధ్యము కావు కేడోక్ డచ్చి ఉద్యోగి అధికారిత్యా ప్రకటించెను.

"డచ్చి వారు ఆక్రమించుకున్న ప్రాంతమునుండి తిరిగి రిపబ్లిక్ స్వాధీనం చేయవలెనని అమెరికా ప్రతిపాదించనున్నదని తెలుస్తున్నది. నూతన సమాఖ్యరాజ్యాంగముకై 'స్వేచ్ఛతో కూడిన ప్రజాస్వామికపు' ఎన్నికలను జరుపుటకు వసరమైన రాజకీయ వ్యవస్థ స్థాపన, ఈ ప్రాంతాన్ని రిపబ్లిక్ స్వాధీనం చేయటంతో ఆగిపోగలదు. ఈ ఏర్పాటులను చేయటం పశ్చిమ దేశాలవలెగాక — ఇండొనీషియాలో చాల కష్టాలతో కూడుకున్నది." అని అతడు ప్రకటించెను.

ప్రతిపాదనల వివరాలు

లేక్ సక్సెస్, జనవరి 15: ఇండొనీషియా సమస్యను పరిష్కరింపుటకై అమెరికా, బ్యూకా, కెనడా, నార్వేల ప్రతినిధులు కలిసి కొన్ని ప్రతిపాదనలను తయారుచేసి, వాటిని భద్రతామండలి సభ్యులకు తెలియజేసిరని అధికారిత్యా నిన్నరాత్రి తెలిసినది. ఆ ప్రతిపాదనలలో ఈ కింది అంశము లున్నవి:

(1) డచ్చివారు యుద్ధచర్యలను నిలిపివేయవలెను. ఈ విషయములో రిపబ్లికన్లు సహకరించవలెను. (2) రిపబ్లికన్ నాయకులు విడుదల చేయవలెను. (3) యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీషియా స్థాపన విషయమై మార్చి నెలలోపుగా ఒక అంగీకారమునకు రావలెను. (4) నవంబర్ 1 న నేదీలోపుగా ఎన్నికలద్వారా రాజ్యాంగ పరిషత్తు సమావేశం కావలెను. (5) కొత్తగా స్థాపించబడే ఇండొనీషియా ఫెడరల్ ప్రభుత్వమునకు పై వచ్చే ఏప్రిల్ 1 వ తేదీలోపుగా అధికారము సప్పగించవలెను.

ఈ ప్రతిపాదనలేకాక న్యూజీలాండ్ ప్రతినిధివర్గం, నాలుగు అంశాలతోకూడిన ప్రతిపాదన నొకదానిని, విడిగా భద్రతామండలికి సమర్పించినది.

పండిట్ నెహ్రూకు శరత్ బోసు లేఖ

బాంబే, జనవరి 15: ఇండొనీషియా విషయమై న్యూఢిల్లీలో జరిగే సమావేశమునకు కష్యాప్ జపాన్ మరియు ఆస్ట్రేలియాలను పండిట్ నెహ్రూకు విన్నవించుచు మాజీ సోషలిస్టు రిపబ్లికన్ నాయకుడు శరత్ చంద్రబోసు ఒక టెలిగ్రాఫ్ లేఖ పంపెను.

డచ్చి దౌర్జన్యమును నిరసించిన మాజీలో రష్యా బలిష్ఠమైన రాజ్యమనీ, జపాను నిన్నటికిదాకా బలమైన ఆసియా రాజ్యమని అతడు అన్నాడు. కేవలం శరత్ బోసు కాయితోకు పంపుచున్నారు.

ఇండొనీషియాలో రిపబ్లికన్ గెరిల్లాల విజృంభణ

డచ్చి సైన్యం వారిని ఆపలేకపోతున్నదని సామరస్యసంఘ నివేదిక

న్యూఢిల్లీ, జనవరి 15: "ఇండొనీషియాలో డచ్చి సైనికవర్గాలు తలపెట్టిన దానికన్నా కొంచెం పెద్దఎత్తులో విధ్వంసకచర్యలు నాగించబడుతున్నది. రిపబ్లికన్ గెరిల్లాలు గోడ్లను, రైలుతెనలను, ఆస్తులను, రిపోదారులను ధ్వంసం చేస్తున్నారు. కందలకొలది వంతెనలు, ఉన్నటువంటి అన్ని రైలుమార్గాలు, తత్సంబంధ పరికరాలు ధ్వంసమైపోయినవి. మన్యజావాలో కొన్ని గోడ్లు ఇంకా రిపబ్లికన్ చేతులలోనే ఉన్నవి. డచ్చివారి స్వాధీనమైన గోడ్లలోకూడా సైనికబందోబస్తులో గుంపులుగా వళ్ళలసి వస్తున్నది. మనుక డచ్చిసైన్యం ఖాళీ చేసిన ప్రాంతంలోని వంతెనలు, రహదార్లు పూర్తిగా ధ్వంసమైనవి. కొత్తగా డచ్చివారు ఆక్రమించుకున్న ప్రాంతాలలో వారు విచ్చలవిడిగా తిరుగుచున్న గెరిల్లా దళాలను అపలేకపోతున్నారు. డచ్చి వారు భాగుచేసిన స్థావరాలు మొదలైనవాటిని గెరిల్లాదళాలు తిరిగి నాశనం చేస్తుండగా వారిని నిరోధించుటకు తిరిగిబలం డచ్చిసైన్యాలకు కనిపించటంలేదు. పట్టణాలలో శాంతిభద్రతలను కాపాడుటకు డచ్చిసైనికులు అసమర్థులు కావటంవల్ల లూటీలు పెరిగిపోయినవి. బాండుంగ్, బాలుంగాన అనే పట్టణాలు చిన్నగ్రామాలనేకము స్వాధీనమైపోవులచే, అచ్చట డచ్చిసైనికులుకానీ, ప్రజలుకానీ లేకుండాపోయారు." అని ఇండొనీషియాలో పనిచేస్తున్న సమితి సామరస్య సంఘప్రతినిధులు పేరు భద్రతామండలికి ఒక నివేదిక సంపుటా తెలియజేసి.

పశ్చిమ్యకే జావా లోభాగంలో ఉన్నవి ప్రాంతాలనగా, సూరబాయా పెద్దలు పరిశీలించివచ్చిరి.

అగ్రనాయకులను కలిసే ప్రయత్నం

సామరస్య సంఘ సభ్యులు ప్రస్తుతం జంకాడీవి (సుమత్రాకు సమీపంలో) నిర్బంధంలో ఉన్న రిపబ్లికన్ ఉపాధ్యక్షుడు, ప్రధాని అయిన డాక్టర్ హట్టా, మరి ఇద్దరు రిపబ్లికన్ నాయకులను త్వరలో కలుసుకోనున్నారని

(2-వ పేజీ చూడుడు)

భోపాల్ గ్రామంలో పోలీసు కాల్పులు

12 మంది మరణం: 250 మందికి గాయాలు

జబ్బల్పూరు, జనవరి 15: బొంబాయి ఆవరణ మధ్య పరగణాలకు సరిహద్దునే వున్న భోపాల్ సంస్థానగ్రామము. మకర సంక్రాంతి పర్వదినమయినా ఇక్కడ జరుగుచున్న సంతలో ఇద్దరు ప్రజాసేవకులు ఒకసభను ఏర్పాటుచేసి ఉపన్యసించుచుండగా సంస్థాన పోలీసులు ప్రజాసమూహముపై ఇష్టమొచ్చినట్లు సుమారు కాల్పులు సాగించిరి. ఈ కాల్పుల ఫలితముగ 12 మందికిపైగా మరణించినట్లు, దాదాపు 250 మంది గాయపడినట్లు వార్తలు వచ్చుచున్నవి. (అ. ప్రె.)

అధికాహారోత్పత్తికి దాదాపు మూడు వందలకోట్ల రూపాయిల ప్రణాళిక

కేంద్ర, రాష్ట్రమంత్రుల సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 15: అధికాహారోత్పత్తికిగాను 271 కోటి రూపాయల భర్చుతో రూపొందిన ప్రణాళికను జనవరి 18 న చర్చించుటకు ఇండియా ప్రభుత్వము వారు వివిధరాష్ట్రసంస్థాన ప్రభుత్వములు వ్యవసాయ, ఆర్థిక మంత్రులను ఆహ్వానించిరి.

ప్రణాళిక వివరాలు

7 ఏండ్ల గడువులోగా 60 లక్షల ఎకరములు భూమిని సాగులోనికి తెచ్చుట. (2) 30 లక్షల ఎకరములభూమిని సాగుచేయుటకుగాను 4,500 లోతైన గొట్టపుబావులు తవ్వుట, (3) స్థానికముగా తయారగు పెంటఎరువులకు బదులుగా రసాయనిక ఎరువుల సరఫరానే కుట, (4) అయిదు సముద్ర మత్స్య కేంద్రములు నిర్మించి చేపల పరిశ్రమ అభివృద్ధిచేయుట ఇందుకు 271 కోట్ల రూపాయలభర్చులో 146 కోట్ల రూపాయలున్నా, మిగిలిన 125 కోట్లను కేంద్రము, రాష్ట్రములున్నా వినియోగించబడును.

మనదేశములో అగున్నరకోట్ల ఎకరములు బంజరుభూమియున్నది. ఇందులో 90 లక్షల ఎకరములు సాగులోనికి తేవలెనని ఆహారధాన్యాభివృద్ధాయక సమితి వారు సూచించిరి. అంగ అర్థబలములు చాలక పోవుటచేతను, శీఘ్రఫలితము లాశించుటను ప్రస్తుతమునకు 60 లక్షలఎకరములమాత్రమే సాగులోనికి తేవలెనని అంచనా వేయబడి

(2- పేజీ చూడుడు)

కాంబోడీకుల స్థిరాస్తిపరిష్కారంగూర్చి ఉభయ అధినివేశాల ఒడంబడిక

భారత అధినివేశమంత్రి శ్రీయన్. గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15: కాంబోడీకుల ఆస్తిపాస్తుల విషయమై భారతప్రభుత్వం అవలంబిస్తున్న విధానమునూ, కొత్తగా ఇండియా, పాకిస్థాన్ల మధ్య జరిగిన ఒడంబడికను అమలుజరుపుటకు భారతప్రభుత్వం తీసుకొనుచున్న చర్యలనూ, ఆ ఒడంబడికకు సంబంధించిన అనేక అంశాలనూ వివరిస్తూ భారతప్రభుత్వ రవాణామంత్రి గోపాలస్వామి అయ్యంగార్ నేడు పత్రికాప్రతినిధుల గోష్ఠిలో ఒక ప్రకటన చేసెను.

"పాకిస్థాన్ ప్రభుత్వం జనవరి 31 లోగా ఈ ఒడంబడికను అధికారిత్యా ఆమోదించవలసిన బాధ్యతగల ఉన్నది. ఈ ఒడంబడిక నమలుపరచుటకై నియమించబడిన అంతరధినివేశసంఘములో ఉండు భారత ప్రతినిధులు నిరామయకరమును భారత ప్రభుత్వం అప్పుడే సమర్పించినది. ఇందులో ఇండియా తరఫున ఎస్. చంద్ర, టి. త్యాగిగార్లు, పాకిస్థాన్ తరఫున ఇ. ఎ. నూన్ గారు ఉన్నారు. ఇది అప్పుడే పనిని ప్రారంభించినది.

ఒడంబడిక వివరాలు

పాకిస్థానులో కాంబోడీకులు దలిచ్చిన ఆస్తిపాస్తుల విషయమై అనేక అంశాలు వేగు పెగుగా నున్నవి. పాకిస్థానులో ఆస్తులు వదలిచ్చినవారికి తన ఆదాయములో నుండి పరిహారము చ్చెదనని ఇండియా ప్రభుత్వం మాట ఇచ్చి ఉండలేదు. కాంబోడీకులు వదలిన ఆస్తులు శరణార్థులకు అమ్ముబడ్డాయి. ఎగిలిన దానిని వారికి ఆ దేశ ప్రభుత్వములే సంపు విషయమై పాకిస్థాన్ తో జరుగుచున్న సంప్రదింపులు ఫలిస్తే కాంబోడీకులకు లాభం కలుగ గలదు. వ్యవసాయపు ఆస్తుల విషయమై ఉభయ ప్రభుత్వములు, వాటికి సంబంధించిన బాధ్యతా రికార్డులను మార్చుకొనుటకు సమ్మతించినవి.

ఉభయ అధినివేశాలలోనూ కాంబోడీకులు వదలి చ్చిన ఆస్తుల నన్నిటినీ లెక్కకట్టి ఉభయ ప్రభుత్వములు వాటి విలువ మేరకు స్వాధీనం చేసుకోవలెననీ, వ్యవసాయవృత్తిని అనుసరించే కాంబోడీకులకు ఆశ్రయమిచ్చిన దేశప్రభుత్వమే పరిహారము నివ్వవలెననీ మేము పాకిస్థాన్‌కు ప్రతిపాదించి ఉన్నాము. ఇంకా దాని విషయమై ఏమీ తేలలేదు. కొంత విలువకు పైబడిన ఆస్తులను వ్యక్తిగతంగా పరిపాలనకు తీసుకొనుటకూ లేక అమ్ముకొనుటకూ అనుమ

(2వ పేజీ చూడుడు)

విశాఖపట్నంలో 144 వ సెక్షన్

విశాఖపట్నం, జనవరి 15: విశాఖపట్నం ప్రాంతంలో 15 రోజులవరకు బహిరంగ సభలు ఊరేగింపులు జరుపరాదని జిల్లా కలెక్టరు సయ్యద్ మహబూబ్ అలీ సాహెబ్ గారు 144 సెక్షన్ కింద గత రాత్రి ఉత్తరువులు జారీ చేసిరి. సింధియా హిందుస్థాన్ కంపెనీ కార్మికులనేక మంది యీ ప్రాంతంలోనే నివసించుచున్నారు. కమ్యూనిస్టు భావాలుగల కార్మికులు కొందరు ఆలజడి కలిగించవలెనని కొందరు కలిసి యీ సమ్యగైకొనబడినదని తెలియుచున్నది.

దూరప్రాచ్య సంబంధాలపై త్వరలో ప్రధానమైన బ్రిటిష్ ప్రకటన

చైనాలోకమ్యూనిజం వ్యాప్తిపుల్ల అగ్నేయాసియాలో అమెరికాప్రాన్సు, హాలెండులసమిష్టివిధానం?

లండన్, జనవరి 16: సుదూర ప్రాచ్య సంబంధములపై త్వరలోనే ప్రధానమైన ప్రకటన ఒకటి లండన్ లో ఉన్నదని బ్రిటిష్ విదేశాంగ శాఖప్రతినిధి తెలుపుచున్నారు. ఈ ప్రకటన స్వభావము ఎట్టిదైనదుండు తెలుపుటకు, ఒడంబడిక ఒకటి జరగనున్నదను సంకేతము ఇచ్చుచుటకు ఈ బ్రిటిష్ ఉద్యోగి నిరాకరించినప్పటికీ రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాయుచున్నారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్నెస్ట్ బెవిన్ నూ, ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్ షూమన్‌నూ లండన్‌లో జరిగిన సంప్రతింపులు సఫలీకృతమగుటే ఈ ఆభావమునకు ఆధారమని తెలియుచున్నది. బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వములు విదేశాంగ విధాన నిర్వహణలో అనేక విషయములు సంయుక్త చర్య ఉపక్రమించుటకు ఇందుకల్గ వీలైనది.

చైనా కమ్యూనిజం త్వరితగతిని విజృంభించు చుండుటచే ఆగ్నేయాసియాలో

2 వ పేజీ చూడుడు

మద్రాసు మంత్రివర్గ విస్తరణ

ప్రస్తుతం మార్పులేమీ ఉండవు

పార్లమెంటరీ కార్యదర్శుల నియమించే సూచన

చెన్నపట్నం, జనవరి 16: రెవెన్యూ మంత్రి తిరువేంకటాచారి గారు రాజీనామా నివ్వడంతో ఏర్పడిన ఖాళీలో మరొకర్ని మంత్రిగా నియమించే ఆలోచన ప్రస్తుతం లేదని తెలుస్తున్నది. తిరిగి కాబినెట్ కాంగ్రెస్ పక్ష నాయకుని ఎన్నిక జరిగిన తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయం జరగవచ్చును. ఈ లోపల రెవెన్యూ శాఖను ఆహారశాఖా మంత్రి డాక్టర్ రాజన్ గారికి ఇవ్వవచ్చును. వారి రెండిటిలో కార్మిక శాఖను కూడా ఆధిపత్యం వహించి ఉన్నారు. ఈ శాఖను పరిశ్రమ మంత్రికి ఇచ్చిన తరువాత వారికి ఒక ఆహారశాఖ జోడించుకుక ఇప్పుడు రెవెన్యూ శాఖను పోలికత్వం జరుగవచ్చును.

వచ్చే సాయంత్రం ఎన్నికల్లో పోటీ ఉన్నా లేకపోయినా పర్యవసానం ఒకే విధంగా ఉంటుందని, యథాస్థితికి భంగం కలుగదని నిశ్చయమనీయంగా తెలుస్తున్నది. ప్రకాశం రామస్వామి రెడ్డియార్ గారి ఇరువురు మంత్రివర్గంలో నల్గురు తమిళులు, నల్గురు తెలుగువారు, ఒక మళయాళీ, ఒక కర్నాటకుడు ఉన్నారు. మొత్తం 11 మంది.

మంత్రివర్గాన్ని విస్తరించడం కంటే పార్లమెంటరీ కార్యదర్శులను నియమించి ఉపయోగంగా ఉంటుందని కాంగ్రెసు అధికారవర్గాల [illegible] ఉన్నట్లు తెలుస్తున్నది. కార్యదర్శుల నియామక వల్ల జరుగవచ్చునని కొందరన్నారు. ఉంచి ఎల్లుండి 18 వ తేదీ [illegible] కౌన్సిల్ సమావేశములు ప్రారంభమవుతున్నవి. కమక రేపు రెవెన్యూ శాఖ రాజన్ గారి కిచ్చేవిషయమై అధికారిక ప్రకటన జరుగవచ్చును. కాబినెట్ [illegible] పునర్నిర్మాణం [illegible] ప్రసంగిస్తూ 17 వ తేదీన అన్నీ పరిష్కారం కాగలదన్నారు.

కాంగ్రెస్ పక్షం [illegible] సమావేశ మాతున్నది. అందులో ఇందుకు సంబంధించిన ప్రాతిపదిక నిర్ణయములు జరుగవచ్చును.

భారత-పాకిస్థాన్ సఖ్యత అవసరం

సర్ జఫ్రుల్లాఖాన్ ప్రకటన

కరాచీ, జనవరి 15: దేశ సౌభ్రాతృత్వం దృష్ట్యా చూచినా, స్థానీయ న్యాయాలు, ఆర్థిక, రక్షణ, సంస్కృతి వ్యవహారములు దృష్ట్యా చూచినా ఇండియా పాకిస్థాన్‌లు ఒకరి ద్వారా మరొకరితో ఆధారపడి యున్నవి. విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లా నుడువారం చదివిన అంతర్జాతీయ సమావేశంలో వాట్లాడుచు అన్నారు.

ఇప్పుడే ప్రారంభమైన స్నేహసంబంధములు దినదినానికి విస్తరించుచు ఈ స్నేహమున కింతకాలము [illegible] సంఘటనల వికమిదట లేపక తొలగించుచు [illegible] కూడా అవి దాపరించెను.

భారతప్రతినిధి వర్గ నాయకుడు ఎస్. గోపాలస్వామి అయ్యంగార్ సమాధానమిచ్చుచు, ఇండియా పాకిస్థాన్ లమధ్య ఒకరినొకరు గౌరవించు చేసికొనుచున్నవనీ, ఉభయుల స్నేహమునకు గల అవరాయములు త్వరలో సమసి పోగలవనీ ఇండియా ఆశించుచున్నదని ఉద్ఘాటించిరి.

రేడియో ప్రోగ్రాములు

1949 జనవరి 18 తేదీ మంగళవారం

విజయవాడ

(357 మీ.)

ఉ. 7-0 సుప్రభాతం. 7-10 తెలుగు వార్తలు. 7-20 పాటలు. 7-30 జె. వి. ఎస్. రాపు. 8-0 ఇం. వార్తలు. 8-15 కోక చక్రవర్తి, సాంబ. సా. 5-30 జె. వి. ఎస్. రాపు 6-0 ఇం. వార్తలు. 6-10 సానికి వార్తలు 6-20 గీతా శి. వి. దుర్గా కుమారి 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-15 తెలుగు వార్తలు. 7-30 చిత్రమంజరి ఫిల్ముకిరీటాలు. 7-45 మహాత్ముడు చూపిన మంచిమార్గాలు; ప్రసంగం. 8-0 'సాధించి చేసే', త్యాగరాజు జీవితం 8-15 కోక చక్రవర్తి. 8-30 జె. లక్ష్మీనరసమ్మ 9-0 ఇం. వార్తలు. 9-15 విశ్వవిద్యాలయాలకు, భారతీయ సాహిత్యం. 9-30 తా రా పథము 9-45 గోటువాయిద్యం

మదరాసు (2)

ఉ 7-20 కిరాణాలు 7-30 సి. ఆర్. రత్నమ్మ, పాట 1-0 మహిళా మండలి. సంస్కృతి పరిశీలన, ప్రాచీన సంస్కృతి స్వరూపం, ప్రసంగం. నృత్యలక్ష్మి లక్షణాలు, ఉద్యోగంలోకి రావడం ఊబలాట, ప్రసంగం 1-30 ఇం. వార్తలు. 1-40 ఫిల్ము పాటలు. 2-30 తెలుగు వార్తలు 2-15 హైస్కూల్ కుర్రవాళ్ళకు. తెలుగు—కావేరీ తీరం. జీవనఆదర్శం జీవితం. 2-45 కిరాణా కార్డులు 4-0 ప్రాథమిక పాఠశాలలకు, తెలుగులో 4-30 ఇం. వాయిద్యం. 5-30 ఈ రోజు విశ్వనాథయ్యగారు, సి డ లు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం—తిరుపతి పరకణ పాఖ్యానం, పురాణం. విశేషాలేవేటి కాలజ్ఞానతత్వం 7-30 చుంగాయి కేళీవిలాసంగూర్చి, పి. నరసింహమూర్తి గారి ప్రసంగం. 7-45 తిరువాడిలో త్యాగరాయ గానకళారాధనోత్సవం. 9-30 కిరాణాలు. 9-40 గోటువాయిద్యం. 9-45 త్యాగరాజ ఉత్సవం.

వెల్‌కం మాచెస్



బళ్ళారిజిల్లా: సేఠ్ ప్రేంరాజ్ పృథ్వీరాజ్ బల్‌డువా సి.వి బళ్ళారి.
మాన్యుఫాక్చరర్లు:
ది మాచ్ కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్, శివకాశి. (యస్.ఐ.టి.)

నేటి 4 CONSIGNMENTS
ములు, వేయబడు ఎక్కువగునని
తీములు ఇం
అయింట్లలో
ములు
చున్నవి



No 1 Size 7¾" ape
Chrome 32/- Rolled gold 40/-
Sup 35/- Rolled gold 45/-
52/ Rolled gold 62/



No 2 Size 6½"
5 Jewels Chrome 36/- Rolled gold 42/-
7 " " Sup 38/- Rolled gold 48/-
15 " " 65/- Rolled gold 65/

No 3 Size 10½"
els Chrome 24/- Rolled gold 30/-
" Sup 48/- Rolled gold 60/-
" 70/- Rolled gold 85/-

No 4 Size 11½"
ase 16/- with second 18/-
Second 20/- Superior 32/
Chrome 30/ Superior 35/
ARM TIME PIECE 16/
or 20/-. Best 25/- Postage extra
33% discount on order for any 3 watches at a time
Pioneer Watch Co
POST BOX NO 11428 CALCUTTA

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు
ఉచితము!
రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురం. (తూ. గో. జిల్లా)
వయా, తణుకు.

విదేశపరిపాలనతో పాటుగా అప్పటిమంచికికూడా స్వస్తిచెప్పకూడదు

ఢిల్లీవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో గవర్నర్ జనరల్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 15: "బ్రిటిషుపరిపాలనకు స్వస్తి పలుకుంటే ఆ పరిపాలన కాలంలో నిర్మించబడిన ఉత్తమ వ్యవస్థలకు కూడా స్వస్తి చెప్పటం కాదు జాతీయ యత్నానికి ఉపయోగకరంగా ఉండే స్వీకరించబడిన వాని నన్నిటినీ నిలిపి ఉంచవలసినదే. పరిశీలించిన మీదట మంచి నిర్మాణాత్మకమైనవాటిని నిలిపి ఉంచటంలోనే అభివృద్ధి 100కి 90 పాళ్లూ ఉంటుంది." అని భారతదేశ గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు నేడు ఢిల్లీ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవములో ఉపన్యసించుచూ హెచ్చరించిరి.

స్నాతకోత్సవమునకు 700 మంది పట్టభద్రులకు పట్టములను స్వీకరించిరి. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు రాజగోపాలాచారిగారిని ఆహ్వానిస్తూ ప్రసంగించిన మీదట ఆయన ప్రసంగమును ప్రారంభించెను. గవర్నర్ జనరలే ఈ విశ్వవిద్యాలయమునకు అధ్యక్షులు.

"మనం విదేశపరిపాలనను పాతకాలపు ఇనుపముండే లోలగించి పట్టయితే యైరోపులో సుఖపడెడివారము." మనకు స్వాతంత్ర్యం వచ్చిన సమయములో ప్రజలెంతో కుంగిపోయినది. ఈ పరిస్థితులలో మనం అన్నిటినీ మొదలెట్టుకుని నిర్వహించవలసి ఉన్నదా అలా కష్టంగా ఉన్నది. అయితే అన్ని మనం కోరినట్లు జరిగించవలసి ఉన్నదా జాబితాతోనే నిర్వహించుకోవలసి ఉన్నది.

ప్రతివారు ఆత్మపరీక్ష చేసుకోవలసిన అవసరం ఏర్పడినది. నైతికతకూ వివిధ విషయాలకూ ఉండేవిలువలు ఈ నాడు పడిపోయినంతగా ఎన్నడూ పడిపోలేదు. సక్రమ పరిపాలనను కేవలప్పటికు కాకపోతే దీన్ని చేసినప్పటికీ నైతికయుగో సక్రమ విలువలు లేకపోతే ఏమీ ప్రయోజనం లేదు. పూర్వపు రోజులలో సత్యమన్న పేరుతో అనేక విశ్వాసాలు ఉండేవి సక్రమమైన నైతిక విలువలు సహజంగా కలిగితచేవి. కాని ఆధునిక కాలములో తప్పో, ఒప్పో తరతరాలనుండి సంతం చేసినదంతా వదలివేయుట జరిగినది కనుక, ప్రజలందరూ సామాజికపక్షపాతం ప్రధానాశయంగా పెట్టుకొనేటట్లు పురికొల్పే నైతిక విలువలను ఏర్పరచటానికి ఒక విధంగా కృషి చేయవలెను. స్వతఃసిద్ధగా పరులయెడల సానుభూతి కలిగియుండుట, స్వార్థరాహిత్యము అనవి సామాజికోన్నతమునకు ముఖ్యసూత్రములు. మనము సాంఘిక కృతికేక చర్యలన్నిటినీ మానుకొనుటను అలవరచుకోవలెను.

అయితే ఇవన్నీ విద్యావిధానంలో నైతికబోధన నొకభాగంగా చేర్చటంవలన సమకూరదు. అటువంటి క్రమశిక్షణ నిచ్చే కార్యకలాపాలను ఏర్పరచటంవల్ల అది సమకూరుతుంది. నాయకులు- వేదికలమీద చెప్పే ప్రసంగాలు, లోపాలను ఎత్తిచూపకలగటమే కాని, ఏ విధంగా వాటిని నివారించలేవో, అదేవిధంగా నైతిక విలువలు సంపాదించి ఆ విద్యావిధానంలో చెప్పటం కన్నా సక్రమ కార్యకలాపాలు వాటికి సహజంగా ఏర్పరచగలవు" అని ఆయన ప్రసంగించెను.

ఢిల్లీ విశ్వవిద్యాలయమునకు పురోగతిచిన ఉపాధ్యక్షులుగా నుండుటకు సమ్మతించిన డా॥ హరిసింగ్ గౌర్‌ను ఆయన ప్రశంసించెను.

అధికారోత్పత్తి ప్రణాళిక

(1-వ పేజీ తరువాయి)

నకు. ఇందులో 22 లక్షల ఎకరములు కొత్తగా సాగుచున్నది. మిగిలినది బీడుపడియున్నభూమి.

తూ. పంజాబులో 5½ లక్షలు; తూ. పం. సంస్థానములలో 4 లక్షలు; ఢిల్లీలో 5 లక్షలు; సి. పి., బీరారులో 3 లక్షలు; యు. పి. లో 8 లక్షలు ఎకరములు సరిగ్గా సాగనున్నవి. బీహారులో సాగుభూమి ప్రమాణమింకను తెలియదు

సి. పి. బీరారులో 6 లక్షలు; మధ్య భారతములో 14 లక్షలు; బొంబాయి, భోపాలు, యు. పి., వింధ్య ప్రదేశములలో అయిదేసి లక్షలు ఎకరముల బీడు పడినభూమి తిరిగి సాగులోనికి చ్చును.

ఇందువలన ఏటా అదనముగా 20 లక్షల టన్నుల ఆహారధాన్యము లభించగలదు

ఇండియా ప్రభుత్వ కేంద్ర ట్రాక్టరు శాఖవారు ఇప్పటికే యు. పి., సి. పి. లలో 32 వేల ఎకరముల భూమిని సాగులోనికి తెచ్చియున్నారు. ఈ యేడు వివిధరాష్ట్రములలో కలిపి 1,10,000 ఎకరములు సాగులోనికి తీసుకొనిరాగలదని అంచనాకట్టబడెను.

కమ్యూనిస్టుసేనల ఆదర్శప్రవర్తన

టింట్సిన్‌లోని అమెరికన్ ప్రతినిధి ప్రశంస

వాషింగ్టన్, జనవరి 15: కమ్యూనిస్టులు ఆక్రమించిన టింట్సిన్ నగరములోని అమెరికన్ కన్సుల్ తమ ప్రభుత్వానికి శాఖకు ఒక నివేదిక పంపుతూ ఇటు తెలియజేసెను: "నగరము ఆక్రమించిన కమ్యూనిస్టుసేనల ప్రవర్తన ఆదర్శప్రాయముగ నున్నది. నగరములోని అమెరికన్ పౌరులు సురక్షితముగ నున్నారు."

అంతరధినివేసాల కమిషన్ ప్రథమ సమావేశం

కలకత్తా, జనవరి 11: భారతదేశపతి అయిన ఢిల్లీకి వచ్చిపోయిన తరువాత ఆంధ్రదేశానికి వచ్చి అంతరధనివేసాల కమిషన్ ప్రథమసమావేశం నిన్న సోమవారంనాడు ఇక్కడ జరిగింది. భారతదేశం లోపల సామాన్యవాగ్రాలు కాంతికేక శాఖామంత్రి పి. యన్. చాంద్ గారూ, అంతరధనివేసాల సంప్రదింపులలో పాల్గొన్న యితర అధికారులునూ పాల్గొన్నారు. పాకిస్థాన్ తరపున కాంతికేకశాఖా ప్రధాన కార్యదర్శి వి. హుస్సేన్ గారూ వారి అనుచరులునున్నారు.

ఉభయదేశాల ప్రతినిధులూ చేసుకున్న ఒడంబడికను కార్యరూపాన సాధించటానికి యీ కమిషన్ యేర్పాటు చేయబడ్డది. ఈ కమిషన్ తిరిగి ఢిల్లీలో సమావేశమౌతుంది. ఈలోగా అనేక కార్యాల్ని సాధించుతుందని అనుకుంటున్నారు.

ఈ సమావేశంలో, సంయుక్తసంఘాలు పనిచేయవలసినసద్ధరులు, రెండవ్యాచిగాను త్వరలోనే ఒకరికొకరు పంపుకోవటానికి కావలసిన యేర్పాట్లు యీ మొదలయిన విషయాలన్నీ ప్రముఖంగా చర్చించారు.

గోపాలస్వామి అయ్యంగార్ వివరణ

(1-వ పేజీ తరువాయి)

లించి, దాన్ని పంపిన స్తోమన్నిటినీ ప్రభుత్వములో కూడగట్టి పరిహారములిచ్చు విషయమై కూడా మేము పాకిస్థాన్‌కు ప్రతిపాదించి ఉన్నాము. ప్రస్తుతం చేయవున్న ఒడంబడిక ఫలప్రదం కాకపోతే పైన చెప్పిన రెండు మార్గాలలో ఒకదానిని అనుసరించవలసి వచ్చును.

ప్రస్తుతం చేయబడుతున్న ఒడంబడికలో కాందిశీకుల స్తోమలు అనే పేరు పరిష్కారం చేయుటకు కొలపరిధి నిర్ణయించబడలేదు. వాటిని పరిష్కరించే రకం, పాంతభాగములకే వాటిమీద హక్కు ఉన్నది. కాని వాటినర్హమైన కస్టోడియనుని ఉద్యోగులచే నిర్వహించబడుతుంది. తమ ఆస్తిపాస్తులకు తాము సొంతదారులమని కాందిశీకులు పత్రాలను ప్రదర్శిస్తే, ఆస్తులు వారికి అప్పగించబడుతవి. కరాచీలో త్వరలోనే ఒక కస్టోడియన ఉద్యోగి నియమించబడు. అతనికి సహాయముగా ఇండియా ప్రభుత్వోద్యోగులు కూడా నియమింపబడుదురు. కరాచీలో హిందువులు వదిలిపెట్టిన ఇళ్లకు ఉద్యోగి అద్దెలు వసూలుచేసి వారికి పంపుతున్నారు.

పునఃగుర్తరణ పన్ను

కాందిశీకులు పునఃగుర్తరణ సౌకర్యము పొందుటకు కోవలసిన పన్ను గుర్తరించుటకై 'పునఃగుర్తరణ పన్ను' ఇండియాలో విధించు అవకాశములు ఇంకనూ ఉన్నవి.

కాందిశీకులు చెప్పినట్లు

సింధుప్రాంతం నుండి వచ్చిన కాందిశీకుల పెట్టెలు, ప్రాచీన చెంబులు మొదలు నేడు వైన వాటి విషయమై, పెట్టెవారి పాక్కును పొందిన వారి ప్రావిడెంటు ఫండులు వారికి పంపుటకై ఒక అంగీకారము కుదిరినది.

ఇండియాలో కాందిశీకులు ఎక్కువగా పెట్టిన దాష్టాలకి ఒడంబడిక అన్వయిస్తుంది. ఇండియాలో అంతటికీ దీనిని అన్వయింపజేస్తే ఇండియాలో ముస్లిం అల్పసంఖ్యాకులు పాకిస్థాన్‌కు అనుకలరని పాకిస్థాన్ చెప్పటచేత ఈ నిర్ణయం చేయబడినది. తూర్పుబెంగాలో విషయమై పేరే ఒడంబడిక చేసుకోబడినది. కష్టపడి చిన్న వారందరిని భారతప్రభుత్వం తిరిగి పంపుతున్నది."

సామరస్యసంఘం నివేదిక

(1-వ పేజీ తరువాయి)

ఇక్కడకు వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది. అయితే వాగు రా॥ సుకర్నో మాట్లాడుతూ పలుమార్లు మాటకు మరీర్ కలుగజేసుకొని మాటకు అనుమతించబడినన్న వార్త నిజమనుకొంటకు అవకాశము కల్పించుటలేదు. సుకర్నో, మరీర్‌లు ప్రస్తుతం మధ్యత్రాలో ఉన్నట్లు తెలుస్తున్నది. రా॥ వాగు కలుగొను విషయమై సామరస్య సంఘం ఉద్రతామంత్రికి ఈ కింది తంతివార్త పంపినది:

"జన 8 15న జరిగిన మధ్యకాలములో రా॥ వాగు, రిపబ్లిక్ రాయబార సంఘాధ్యక్షులు, విద్యాసంప్రదాయ సామరస్య సంఘసభ్యులు కలుసుకొంటకు వచ్చి అధికారులతో సమావేశం చేయబడినది. ఈ సమావేశఫలితాలు సరిగ్గా సామరస్య సంఘం ఆక్రమణదారు భద్రతామంత్రికి తెలియజేయగలరు. బ్రేకు పడుతూ లోపల పబ్లికన్ రాయబారులకు సమస్యలను కొంటిరి సామరస్య సంఘంతో పాటుగా రిపబ్లికన్ నాయకులను కలుసుకునే అవకాశం ఇవ్వబడినదని రాయబారులకు కార్యదర్శి వ్రాసిన లేఖను సామరస్యసంఘం ఉచ్చి ఉద్యోగులకు పంపినది."

ఉచ్చిప్రకటన

హేగ్, జనవరి 14: రిపబ్లికన్ గెరిల్లాలు పెద్ద ఎత్తున విధ్వంసక చర్యలకు జరుపుతున్నారని సామరస్య సంఘ సైనిక పరిశీలకులు చెప్పటంలో 'కొంత పక్షపాతం' లేకపోలేదని నేడు ఉచ్చి ప్రభుత్వం ప్రకటించినది.

"సామరస్య సంఘపు వేదిక, యుద్ధవిరమణ చర్యలను పరిశీలించుచు లేనన్న సామరస్యసంఘ కర్తవ్యానికి 'పూర్తి బద్ధంగా' ఉండి, యథార్థపరిస్థితులపై ఎంతో తప్పు అభిప్రాయాన్ని కలగించేటట్లుగా ఉన్నది. మధ్య జావామార్గాలు రిపబ్లికన్ల చేతులలోనే ఉన్నవని వేదికలో చెప్పబడినది. కాని సామరస్యసంఘ సైనిక పరిశీలకులు మధ్యజావాకు వెళ్లనేలేదు. సురబాయలో ఉండి 'ఊహించి' వారు జోనిని వ్రాసిరి" అని ఆ ప్రకటన విమర్శించినది.

ఇంతవరకూ 3810 మంది రిపబ్లికన్ సైనికోద్యోగులు లొంగిపోయిరని, 31.1 మన్నుల మందుగుండు సామగ్రినీ, ఎన్నో యుద్ధాలనూ పట్టుకున్నామని ఉచ్చి సైనిక ప్రకటన తెలుపుతున్నది.

నానింగ్ వర్తకుల విశ్వాసం

(1-వ పేజీ తరువాయి)

పట్టణము కేవలమాక్రమించినది. 20 లక్షల జనసంఖ్యగల టేన్‌ట్సిన్ పట్టణము లోపల నుండి. విజయ సూచకముగా కమ్యూనిస్టులు గాలిలో తుపాకులు కాల్చి పట్టణములోకి కేంద్రమునకు వచ్చిరి వారి నెవరును నిరోధించలేదు.

టేన్‌ట్సిన్ కమ్యూనిస్టులవశే మగుచున్న సమయమందే మధ్యచైనాలోని నాన్కింగు కుంగుదరంగమున కమ్యూనిస్టు సేనలు నాన్‌కింగ్ సమీప నదీతీరమును చేరుచున్నట్లు అనధికార వార్తలు వచ్చెను. నాన్కింగు హంకోల మధ్యగల 600 మైళ్ళ తీరములో కమ్యూనిస్టులు ఎక్కడనైన నదిని దాటవచ్చు.

కమ్యూనిస్టు రేడియో ప్రసారములు పరాదని ప్రభుత్వవాదన కమ్యూనిస్టు రేడియోని, కమ్యూనిస్టు నాయకుడు మావోత్సేటుంగు నిన్నరాత్రి ప్రకటించిన 8 శాంతి షరతుల ప్రసారమును నేడు నాన్కింగులోని ప్రత్యేక లన్నియు ప్రకటించెను. కొమింటాంగ్ (ప్రభుత్వ) పత్రిక ఈ వార్తను మొదటి పేజీలో ప్రకటించెను.

కమ్యూనిస్టులు సూచించిన షరతులపై సంధి చేసుకొనుట కేవలము కొమింటాంగ్ నిజమేననియు, అది ప్రస్తుత ప్రభుత్వమును కాపాడదగినదిగా ఉండవనియు నాన్‌కింగులోని కొమింటాంగ్ వర్గులవారు భావించిరి. ప్రభుత్వ పైభరి తెలియవలెను.

కొమింటాంగ్ వర్గులో శాంతివాది అయిన పాపొలిచే కమ్యూనిస్టు షరతులను పరించి, అని "శాంతి పత్రిక" మనిలోను, నానిని మార్చుట అసంభవము కాదని కూడ భావించెను.

కొద్దినోజులక్రితము ఉభయపక్షముల వారిని చుట్టుకు నిలుపలేని పోయిరిగా చదివిన "కంట్రోలు లు కూడ నాను" నేడు సహాయ సమావేశము జరిపెను. అటు తరువాత ఏమయిందో కమ్యూనిస్టుల షరతులు కఠినమైనవి స్పష్టమని చెప్పిరి.

నేడు రా॥ సున్ ఫో మంత్రివర్గ సమావేశమయ్యె. అందులో శాంతి వాదులు వర్గుల నాయకులైన జనరలు చాంగ్ చున్, జనరలు చాంగ్-చిన్-చింగ్ నిలుపుకొను. ఆ కారణముచే ఈ సమావేశములో కమ్యూనిస్టుల శాంతిసూచనలు నిర్ణయించబడలేదని భావింపబడుచున్నది.

దేశంలోని కార్మికోద్యమాన్ని సంఘటిత చేయవలెను

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికవర్గాలన్నిటి విశ్వాసం సాధించాలని ఎన్. ఎం. జోషి సలహా

(స్వకీయ విలేఖరి)

హైదరాబాద్, జనవరి 16: హైదరాబాద్ సంస్థాన మజ్దూర్ సంఘప్రముఖ కార్మికసభ్యులు సోషలిస్టు నాయకులు ఆలోకమెహతా అధ్యక్షతన నిన్న ఎన్. యం. సి. వై. హాలులో ప్రారంభమయ్యెను. ప్రఖ్యాత కార్మిక నాయకులు ఎన్. యం. జోషిగారు ప్రారంభించిరి. సంస్థానములోని పలు ప్రాంతాల నుండి సభికులు అనేకులు వచ్చిరి.

జోషిగారు సభను ప్రారంభించుచు, హైదరాబాద్‌ను ఇండియాలో పూర్తిగా లీనం చేసి యూనియన్ రాష్ట్రంగా ఏర్పాటు చేయుటా లేక సంస్థానము రాష్ట్రాలుగా విడగొట్టి ప్రక్కన్న యూనియన్ రాష్ట్రాలలో చేర్చి వేయుటా లేక సంస్థానమును సంస్థానంగానే ఒక ప్రత్యేక పరిపాలనా ప్రాంతంగా ఉంచుతూ ఇండియాలోలో కలిపి వేయుటా అన్న విషయాలను గురించి హైదరాబాద్ ప్రజలు ప్రస్తుతం నిర్ణయం చేసుకొనవలసి యున్నదని అన్నారు.

"సంస్థానమును ప్రత్యేక పరిపాలనా ప్రాంతంగానే ఉండవలెనని నిర్ణయించే పక్షంలో సంస్థాన పరిపాలకుడు వంశానుగతంగానా లేనా లేక ఎన్నికల ద్వారానా లేనా లేక నామినేషన్ ద్వారానా లేనా అన్న విషయాన్ని కూడ నిర్ణయించుకొనవలసి యున్నది. ఈ విషయాలను గురించి యీ సభ చర్చించబోవుచున్నదనేదీ వారు తెలియకు ఒక వేళ యీ విషయాలను గురించి చర్చ జరిగే పక్షంలో సంస్థానం బయటి ప్రజలు మీ అందరి సహకారమును అభిలషించుచున్నారని, సంస్థాన భవిష్యత్తునకు సంబంధించిన అన్ని సమస్యలను గురించి తమకు శ్రేయస్కరంగా నుండు రీతిగా నిర్ణయం చేసుకొను అధికారం సంస్థాన ప్రజలకే పూర్తిగా వదలి వేయబడినదనీ, యుద్ధంలో యతగులు ప్రమేయం ఏమాత్రం ఉండదనీ, స్వరాజ్యంలో ఏర్పడుచున్న హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు దృష్టిలో ఉంచుకో వలసిందని కోరుచున్నారు. ఈ రాజ్యాంగ పరిషత్తులో కార్మికవర్గాలకు తగినంత ప్రాతినిధ్యం ఉండగలదని విశ్వసించుచున్నాను. సంస్థానమును ప్రత్యేక పరిపాలనా ప్రాంతంగానే ఉంచుకొనవలెనని నిర్ణయించే పక్షంలో, సంస్థానం ప్రత్యేక ప్రాంతంగా ఉండే బదులు యితర రాష్ట్రాలతో సమాన భాగస్వామ్యం కలుపుకొని శ్రేయస్కరం కాదా అన్న విషయాన్ని గురించి ఆలోచించవలసిందని కోరుచున్నాను. సంస్థానం ప్రత్యేక పరిపాలనా ప్రాంతంగా ఉండుట ప్రత్యేక ప్రవృత్తిగా కనపించినప్పటికీ వాస్తవానికి నూతన, అభ్యుదయ పరిపాలనకు అది అభివృద్ధికారికాక పోగా అడ్డంకి కాగలదు. కార్మిక వర్గ ప్రయోజనాలకు సంబంధించినంత వరకు కార్మికులందరు ఒకే కేంద్ర కార్మిక శాసనాల కింద నుండుట శ్రేయస్కరమనిన్నందే హాంగా ప్పగలను. అప్పుడే అన్ని రంగాలలోనూ మేము అభివృద్ధి నొందుటకు తగిన అవకాశం ఉండగలదు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రచించబడుచున్న రాజ్యాంగ రచనలో భారత దేశంలోని యితర ప్రాంతాల కార్మిక వర్గాలకు చాలా తక్కువ భాగ ముండుటచే అది ప్రజాస్వామిక సూత్రాల దృష్ట్యా తప్పుగా తీసుకొనబడుట లేదు. భారతీయులు పరిగణించినంతగా అభివృద్ధి నొందుటకు యిది సహాయ కారికాక పోవచ్చును. దీనిని ప్రతిఘటించుటలో మీరు భారత దేశంలోని యితర ప్రాంతాల కార్మిక వర్గాలతో చేరవచ్చును. భారత దేశంలోని కార్మికులకు కావలసినది మాత్రం స్వాతంత్ర్యము కాదు. దాస్యం నుండి దోపిడీ నుండి విముక్తిచేసి, వీరి తరపున కూపుమాపి, తమ జీవన ప్రమాణము వృద్ధిచేయగల నిజమైన స్వాతంత్ర్యం వారికి కావలసినది.

"భారత దేశమంతటిలోనూ, హైదరాబాద్‌లోనూ కూడా, శ్రామిక జనములకు, వ్యవసాయ కూలీలకు భేదం చూపబడుటలేదు. దీని ఫలితంగా భూస్వామ్య విధానంవలన వారి శ్రామిక కార్మికులకు అమితనష్టమునకు గురి అగుచున్నారు కాబట్టి ప్రప్రథమంగా యీ పద్ధతిని రద్దు చేయవలసి యున్నది. కష్టకుడు గౌరవనీయుడైన వ్యక్తిగా జీవించుటకు వీలుపడునట్లుగా యీ పద్ధతి నుండి అతడు విముక్తుడగునట్లు చేయవలెను. హైదరాబాద్‌లో భూస్వామ్య విధానంతో పాటు పారిశ్రామికాభివృద్ధి కూడ కొంత జరిగినది. కాని నిరంకుశ ప్రభుత్వం ఉండుట వలన, వారి శ్రామిక కార్మికుల పరిస్థితి అసంతృప్తికరంగానే కాక, భారత దేశంలోని పారిశ్రామిక కార్మికులకంటె మరీ అధ్వాన్నంగా కూడ ఉన్నది. హైదరాబాద్ సంస్థానంలోని కార్మికవర్గాలు భారత దేశంలో వాటికంటే కూడ యిరకాటి తక్కువ స్వభావం లోనున్నవి. వేతనాలు తక్కువగా, పరిహారస్వీకృతి తక్కువ. సంస్థానంలోని ప్రస్తుత పరిస్థితులు కనీసం యీ అసహనత్వాన్ని పెంచుటకైనా సంబంధించి తగు చర్యలు తీసుకోవలసి యున్నది." అని జోషీగారు చెప్పిరి.

ఉత్పత్తిని పెంచవలసిన అవసరమును గురించిచెప్పుచు, ఉత్పత్తి సాధనసంపత్తిని కార్మికులకు కంట్రోలు ఉండునట్లుగా సామ్యమైనంతత్వరలో నూతన ఆర్థికవిధానం ప్రవేశపెట్టబడు లేనని జోషిగారు చెప్పిరి. కార్మిక సమస్యల పరిష్కారానికిగా నాగు ప్రభుత్వ మంచితనం మీద గాని యజమానుల మంచితనంమీదగాని కంటె సంఘం మీదనే ఎక్కువగా ఆధారపడి ఉన్నదని తెలిపిరి.

దేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమము సక్రమ పద్ధతుల మీద నడుచుట లేదని విమర్శించుచు, కేంద్రప్రభుత్వం మాజ మాన్యం కింద ఉన్న పరిశ్రమలలో పని చేయు కార్మికుల సంపదినీ సంఘటితం చేయుచు, రాష్ట్రశాఖలతో ఒకేఒక సంఘం ఏర్పాటు చేయబడ లేనని అభిప్రాయం వెలిబుచ్చిరి. కార్మికవర్గాలలో రాజకీయ శక్తిగా కూడ గరపబడుచున్నదనీ, యిది ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో మరి కొంతకాలం పోవ మని జోషీగారు విమర్శించిరి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ ఉద్యమ పక్షంలో ఒక పక్షాన్నే అభిమానించుచున్నదనీ, దాని వలన కార్మికులందరికీ ప్రభుత్వంలో విశ్వాసం లేకుండా పోవుచున్నదనీ చెప్పిరి. కాంగ్రెస్ ప్రభుత్వము యీ తప్పును సరిదిద్ది కార్మికులందరిలోను విశ్వాసం కలిగించుటకు ప్రయత్నించవలెననిరి.

హైదరాబాద్ సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘాధ్యక్షుడు అగు బి. ఎస్. మహదేశింగారు ప్రసంగించుచు సంస్థాన ప్రజాపోరాటంలో ముజ్దూర్ సంఘం నిర్వహించిన ప్రశంసనీయ పాత్రమునుపాత్ర వివరించిరి. పోలీ చర్యకాలంలో తీసుకొనబడినదని చెప్పబడు మిలిటరీ ప్రభుత్వము పలన కలిగిన నష్టములను ప్రకటించిరి

సభకు అధ్యక్షత వహించిన ఆలోక మెహతాగారు ప్రసంగించుచు, కాంగ్రెస్ ప్రభుత్వం, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనే రూపంలో పన్నులలో కార్మికులు పడ రాదని హెచ్చరించిరి. కార్మికులలో ఐక్యత లేకపోవటం వలన కలుగు ప్రమాదం కంటె దీనివలన ఎక్కువ ప్రమాదమున్నదనిరి. కమ్యూనిస్టులు తమపార్టీ లక్ష్యాలను సాధించుకొనుటకుగాను కార్మికులను ఉపయోగించుచున్నారని జోషీగారు విమర్శించిరి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ ఉద్యమ పక్షంలో ఒక పక్షాన్నే అభిమానించుచున్నదనీ, దాని వలన కార్మికులందరికీ ప్రభుత్వంలో విశ్వాసం లేకుండా పోవుచున్నదనీ చెప్పిరి. కాంగ్రెస్ ప్రభుత్వము యీ తప్పును సరిదిద్ది కార్మికులందరిలోను విశ్వాసం కలిగించుటకు ప్రయత్నించవలెననిరి. "ఇదివరకు కాంగ్రెస్ బలానికిగాని ఒక రాజకీయపక్షంగా ఉపయోగింపబడుచున్న జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కూడ తీసుకొనుకగలదు." అని మెహతాగారు చెప్పిరి. అయితే కార్మికులు రాజకీయములలో పాల్గొనకుండా ఉండలేరనిరి. నవ్యభారత నిర్మాణబాధ్యతలు నిజానికి పీరిమీదే ఉన్నదనిరి. "కేంద్రంలోను రాష్ట్రాలలోను కార్మిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయ వలెనని వారిలక్ష్యం. ఇందుకు వారికి ఒక బలమైనపార్టీ ఉండవలెను. చిన్న చిన్న ట్రేడ్ యూనియన్ లన్నిటినీ ఒక కేంద్రకార్మిక సంఘంలో కలిపివేయుట యుక్తమని వారు చెప్పిరి.

కష్టపాదనీటి మట్టం

విజయవాడ, జనవరి 16: కృష్ణానది నీటి మట్టం ఆరోజున సగటుపైన 3.1 అడుగులున్నది.

రిజర్వు బాంకు కొత్త డైరెక్టర్లు

అధికారప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 15: ఇండియా రిజర్వుబాంకు సెంట్రల్ కేంద్ర, మండలిక శాఖలకు నియోగించబడిన కొత్త డైరెక్టర్ల పేర్లు నేడు ప్రకటితమైనవి.

పురుషోత్తమ దాసు ఠాకూర్ దాసు (బొంబాయి), సి. ఎస్. విల్లా (కలకత్తా), శ్రీరామ్ (న్యూఢిల్లీ), సి. ఆర్. శ్రీనివాసన్ (మద్రాసు), ఆర్. ఎ. పనాని (బొంబాయి), మణిలాల్ ఎ. షా (బొంబాయి), ధీరేంద్రనాథ్ సేన్ (కలకత్తా), శ్రీనివాసన్ (కాశీ), జి. ఎస్. రత్నసభాపతి మొదలియారు (కోయంబత్తూరు); రామారావు భూధరరావు వెంకటముఖ (అమరావతి); కే. జి. అంబేగారన్‌కర్ (ప్రభుత్వోద్యోగి).

1948 మరణ (రిజర్వుబాంకు ప్రభుత్వ పరము చేయు) చట్టమును సవరించి 1934 రిజర్వుబాంకు చట్టములోని 18 వ సెక్షను తొలగించి మొదటి షెడ్యూలులోని (బి) భాగాలు ప్రకారము మొదటి నలుగురు డైరెక్టర్లనూ (సి) భాగము ప్రకారము మిగిలిన ఆరుగురు డైరెక్టర్లను నియమించబడినట్లు ప్రకటనలో నున్నది.

(బ) క్లాజుకింద నియోగింపబడిన నలుగురు డైరెక్టర్లలో మండలిక శాఖలలో ఈ డైరెక్టర్లుగా ఉండి, నాలుగు సంవత్సరములపాటు స్థిరకారం చేసు. (సి) క్లాజు ప్రకారము నియోగించబడిన ఆరుగురిలో సంవత్సరమునకొకపురి రకం తిరుగుతుంది. విరమించుచూరి పేరు చిట్లు తీయబడును.

మాండలిక శాఖల డైరెక్టర్లు

పశ్చిమ ప్రాంతము

పురుషోత్తమ దాసు ఠాకూర్ దాసు (బొంబాయి), కస్తూరిభాయి లాల్‌భాయి (అహమ్మదాబాదు), ప్రా. కె. టి. గార్గిల్ (పూనా), రామదేవు జాన్వార్ (బొంబాయి), వామన పుండలీక్ (బొంబాయి).

తూర్పు ప్రాంతము

బి. ఎస్. విల్లా (కలకత్తా), గంగాధర్ లాల్ తాపూరియా (కలకత్తా), ఆర్. లెస్లీ కామెరాన్ (కలకత్తా). అరుణ్ కుమార్ ఘోషు (కలకత్తా), జీబన్ కృష్ణ మిత్తర్ (కలకత్తా).

ఉత్తర ప్రాంతము

శ్రీరామ్ (న్యూఢిల్లీ), సత్యపాల్ వర్మా

దక్షిణాఫ్రికా భారతీయులకు స్వర్గధామాలే స్మశానవాటికలైనవి

డర్బాన్‌లో ఆఫ్రికాజాతి పైశాచిక చర్యలు!

యూనియన్ చరిత్రలో కనివిని ఎరుగనంతటి ఘోర అంతర్జాతీయ యుద్ధప్రజ్వలన

డర్బాను, జనవరి 15: బ్రిటిష్ దక్షిణాఫ్రికాలోని డర్బానునగర భాగ్యక్షేత్రములపై అచటి ఆఫ్రికను జాతివారు నంపెత్తినచ్చి భారతీయులను క్రూరంగా హింసించి సంహరించుచున్నారు. ఈ హత్యాకాండ గత గురువారం నాడు ప్రారంభమైనది. ఇంత వరకు 100 మంది మరణించిరి. 1,000 మంది గాయపడిరి.

[ఇందుకు సంబంధించిన తొలివార్తలు నిన్నటి పత్రికలలోనే ప్రకటింపబడినవి.]

భారతీయుల ఇండ్లను తగులబెట్టిరి. పటాలములుగా వచ్చి అల్లరులు జరిగిన ప్రాంతములలో నివసిస్తుచున్నవి. ఇప్పుడు అల్లరులు కొంతవరకు శాంతించినవని అధికారత్యాగ ప్రకటింపబడెను. కాని తిరిగి అల్లరులు చెలరేగకచ్చునానే భయముకలుచున్నది. 300 మంది మరణించిరని ఇది వరకు అనధికారప్రకటనలొకటి జరిగెను. అది అసత్యమని పోలీసు అధికారులు చెప్పుచున్నారు. రాయలుసీమ్యాన కొల్పలములో చేరిన సైనికులందరును తమతమ స్థానాలతోసహా సైనిక ప్రధానకేంద్రస్థానమున కవాతుజరుగవలెననియు ఉత్తరువు చేయబడెను. ఆర్థికకలహములు నివారుకూడ లేవు ఉదయమునకు హాజరుకావలెనని ఉత్తరువుజారీ చేయబడెను. నిల్వచైన్యము యిచటి అల్లరులను అణచివేయలేనియెడల, సైనికశిక్షణ పొందిన యితర స్థానిక యోధులుకూడా యీ అరాచరమునకై వంటనే హాజరుపరచబడుదురని యిదివరికే ఒక ప్రకటన చేయబడును. అందువల్ల విరందరును వెంటనే హాజరు కావలసినదిగా ఉత్తరువులు జారీ చేయబడెను. జోహెనస్బర్గునుండి ప్రిటోరియాకు 200 మంది అదనపు పోలీసులు మరఫిరంలతో సహా విమానాలమీద పంపబడుచున్నారు.

డర్బాను నగరము చుట్టుప్రక్కల వంతటను, పరిస్థితి మరింత అధ్వాన్నమగుచున్నదని సేటాలు డిప్యూటీ కమిషనరు నేటి మధ్యాహ్నము వెల్లడించెను. దుకాణములు, వ్యాపారసంస్థలు ఆదివారం మూసివేయబడు. అప్పుడు ఇంకా అల్లరులు ఎక్కువగునని అనుకొనుచున్నారు. భారతీయుల ఇండ్లు అనేకము తగులబెట్టబడెను. ఆ యిండ్లలో దహనమైన భారతీయులశవములు అనేకము బయటకు తీయబడుచున్నవి.

వ్యాపారస్థుడైన ఒక భారతీయుడు తనదుకాణము, ధ్వంసమైన ఆఫ్రికను జాతి (నీగ్రోజాతి) కుర్రవానిని కొట్టి జీర్ణావస్థ చేసినందున గత గురువారంరాత్రి యీ మహాసంక్షోభము ప్రారంభమయ్యెను. దుకాణము లూటీచేయబడెను. కొట్లాటలు ప్రారంభమయ్యెను.

నేడుదయము, డర్బాను నగరములో అల్లరులు తగ్గెను కాని ఆందోళన తగ్గలేదు. గాయపడినవారు నగరంలోని ఆస్పత్రికి విశేషముగా చేర్చబడుచున్నారు. యుద్ధకాలములో ఏర్పాట్లు జరిగినట్లుగా గాయపడినవారిని వేవేగంగా ఆస్పత్రికి చేర్చుచున్నారు. వీధులన్నియు విరిగి ముక్కలైన సామానులు కాపుల శకలశకలములతో నిండియున్నవి. ఇండ్లు విరిచి పారిపోయిన భారతీయ స్త్రీలు, చాలామంది వంచలకొలదిగా పొదలలో దాగియున్నారు. వీధుల పరుసగా వీధులు తగులబెట్టబడెను. ఇండ్లు పరుసలు తగులబడి భస్మమైనవి. భారతీయులు యిండ్లన్నియు ఆఫ్రికాజాతివారిచే దోచివేయబడెను. తగులబడిన యిండ్లలో భారతీయుల శవములు కాలిన కట్టెలవలె భస్మరాసులక్రింద పడియున్నవి. వారి స్వస్థానములే వారికి స్మశానవాటికలైనవి. ఈ మహాసంక్షోభముల్లో 2½ లక్షల పౌనల కిమ్మతుకుగల సొత్తు నష్టమైనట్లుగా అంచనా వేయబడెను. యూరోపియనులు కొట్టుబడుటకు తెలివులను రాజకీయ నాయకులను, పత్రికలవులను ప్రజలను శాంతించవలసినదని విజ్ఞాపనలు చేయుచున్నారు.

ఆఫ్రికనుజాతి నాయకుని విజ్ఞాపన

ఆఫ్రికాజాతివారి నేతలు కాంగ్రెసు ప్రెసిడెంటయిన డా॥ ఏ. బి. జుమా గారు నేడు జోహెనస్బర్గునుండి డర్బాను పయనమైనారు. ఈ అల్లరులకు గల కారణములను పరిశీలించుటకు నెటాలు ఆఫ్రికన్ కాంగ్రెసుయొక్క పోలీసు సమితి ఏర్పడుచున్నది.

డా॥ ఏ. బి. జుమాగారిట్లు చెప్పిరి: ఈ అల్లరులను నివారించవలసినదిగా నేను ఉభయ పక్షములవారికి విన్నవించ వలసి యున్నది. ఈ [illegible] వేషములతో సహా వేషములు మరింత హెచ్చుసేగాని తగ్గవు. ఇందువల్ల ఎవరికీ ప్రయోజనంలేదు. మనము వివేకంతో జవాబుదారీ గలవారమై ప్రవర్తించవలెను.

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు న్యాయశాఖా మంత్రి డా॥ ఆర్. స్టాట్జ్‌గారు యిట్లు చెప్పిరి: ఈ అల్లరులు ఏవిధంగా బయలుదేరినవో యని నేను ఆఫ్రికా ప్రభుత్వము తరఫున ఆందోళన పడుచున్నాను. ఇట్టి అల్లరులు తిరిగి రలయెత్తకుండా చేయవలసిన కట్టుదిట్టములన్నియు చేయుచున్నాము. నిన్నటిదినము సేనలను పోలీసులను రప్పించవలసిన అవసరము కలిగినది. పోలీసులు సైనికులు కలసి పనిచేయుచున్నారు. నేడుదయము అంతా శాంతంగానే ఉన్నది. అల్లరులు తిరిగి జరుగకుండా చేయుటకై సాధ్యమైనన్నియు మేము చేయబడినవి. పరిస్థితి నగరములో భారతీయుల మార్కెటులలో మొట్టమొదట అల్లరి ప్రారంభమైనది. స్వల్ప సంఘటనతో ప్రారంభమైన యీ అల్లరి అతి వేగంగా విజృంభించినది.

భారతీయ దుకాణదారు ఒక ఆఫ్రికను కుర్రవానిని కొట్టెననువార్త వ్యాపించినది. వెంటనే రాళ్లు రువ్వడం కర్రలతో కొట్టడం ప్రారంభమైనవి. రాళ్లు మొదలుకొని సొరకాయలతో సహా ఒకవిధమైన ఇంకొకరు ప్రయోగించుకొని కొట్టుకొనిరి. అనాథ పండ్లతో కూడా కొట్టుకొని అక్కడ దుకాణములో ఉన్న పండ్లు కూరగాయలు విసరి కొట్టిరి. రాత్రి చీకటి పడేసరికి చేలకొలది యీ కొట్లాటలో చేరిరి. వెంటనే ఎక్కడెక్కడ ఉన్నటువంటి పోలీసుకానిస్టేబిలన్ని అచటకు రప్పింపబడెను. నిన్న మధ్యాహ్నం తిరిగి కొట్లాట చెలరేగెను. అప్పుడు భారతీయుల తాలూకు ఆస్తి చాలా నాశనము చేయబడెను. వెంటనే సైనిక శాఖా మంత్రి యస్. సి. ఎరాస్మస్‌గారు సైనిక దళములను కూడా పోలీసువారికి సహాయంగా పంపెను. యూరోపియనులు కాని యితర జాతులవారి కొట్లాటల సందర్భములో దక్షిణాఫ్రికాలో ఇదివరకెన్నడును పోలీసుల సహాయార్థముగా పటాలములు పంపబడి యుండలేదు.

గతరాత్రి జరిగిన జనసంహారం

గతరాత్రి చాలా రాక్షసంగా కొట్లాటలు జరిగెను. పోలీసులున్నూ సైనికులున్నూ వెడలిపోయిన తోడనే డర్బాను నగరములోనే అనేక ప్రాంతములందు కర్ఫ్యూలు విజృంభించెను. భారతీయుల ఇండ్లలోనికి నీగ్రోలు చొరబడి భారతీయుల కుటుంబములను అనేకము ఏకమొత్తముగా చంపివేసిరి. అనేక కుటుంబాలను సర్వనాశనం చేశారు. చాలా యిండ్లకు తగులబెట్టిరి. నీగ్రోలు యుద్ధావేశముతో "అశ్వరథ" యనుచు జాలూజాతి సమరనినాదములు చేయుచు కత్తులతోను గూలములతోను పోరాటమునకు సిద్ధమైరి. పోలీసుల సన్నీలకు ఎదురు నిలువబడి కొట్లాటకు దిగిరి. పోలీసులు సంపూర్ణ తుపాకులు కాల్చిరి. 7 మంది గాయపడిరి. ఈ మరణ గతములు రాత్రి అంతయును జరుగుచునే యుండెను. నేడు ఉదయమైన తిరిగి యింకా కొన్నిచోట్ల కొత్త అల్లరులు చెలరేగెను.

గాయపడినవారిని ఆస్పత్రులకు నిదంతరముగా చేర్చుచునే యున్నారు. 12 మంది వైద్యులు (శస్త్రవైద్యులు) రాత్రి యంతయును తులగాత్రులకు ఆపరేషనులు చికిత్సలు చేయుచునే యున్నారు. గాయపడినవారిలో 11 మంది యూరోపియనులు చికిత్సపొందిరి. వారిలో 9 మంది పోలీసులు కలరు.

కాలిపోవునారు పోలీసు స్టేషనుచుట్టు కాందిశీకులై వచ్చిన భారతీయులకు శరణ్యశిబిరం మొకటి ఏర్పాటుచేయబడెను. సాయుధులైన సైనికులు కాందిశీకులకు భయభ్రాంతులైన భారతీయులకు రక్షణ కలిపించుచున్నారు. వారికి ఆహారమును నగర కార్పొరేషనువారు సమకూర్చుచున్నారు.

ఈ అల్లరులు ఇంతి తీవ్రముగా మారుటకుగల మూలకారణముల నింకను పరిశీలించవలసియున్నది. ఆఫ్రికాజాతివారికి భారతీయులకంటె హక్కు స్వాతంత్ర్యసౌకర్యములు తక్కువగా నున్నవనేది భావము. ఆఫ్రికాజాతివారిలో ప్రబలియున్నది. ఇదియొక ముఖ్యమైన ప్రధాన కారణము కావచ్చును.

భారతీయులు కాందిశీకుల శరణ్యశిబిరములకు కూడా, ఆకస్మికముగా దుండగీండ్లు దండెత్తిరచ్చి. భారతీయులు భయభ్రాంతులై వంటకట్టెలను చురకత్తులు [illegible]

అధినివేశాల సైనికాధికారుల సమావేశ నిర్ణయాలు

న్యూఢిల్లీ వర్గాల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 15: కాశ్మీరు తగాదా పరిష్కారమునకు ఐక్యరాజ్య సమితి [illegible] ఇండియా పాకిస్తాను సైనికాధికారులు సమావేశమై ఏకగ్రీవముగా నిర్ణయించిన మొదటి ఏర్పాటులు విజయవంతముగానుండి లృప్తి కలిగించునని ఇక్కడి పరిశీలకులు చెప్పిరి.

ఈ నిర్ణయములు ఇండియా పాకిస్తాను ప్రభుత్వములచేలాంటివిగా ఆమోదింపబడవలసియుండుటచే ప్రకటితములు కాలేదు.

ఉభయసైన్యములను త్వరలో యుద్ధఖైదీలను వర్గీకరించుట జరుగునని భావించబడుచున్నది. పాకిస్తానువారివద్ద 640 మంది యుద్ధఖైదీలున్నట్లును, అందులో దాదాపు 60 మంది ఇండియా సేనలకు చెందినవారనియు, మిగిలినవారు సంస్థాన సైనికులనియు తెలియుచున్నది. భారతీయులకు చిక్కిన పాకిస్తాను యుద్ధఖైదీల సంఖ్య తెలియదు. కాని అది చాలా అల్పమని తెలియుచున్నది.

ఉభయపక్షములకు చెందిన కొన్ని ప్రత్యేక సైనికదళములు నిర్ణయించబడిన సరిహద్దు మీరి ఉండుటచే, అనివార్య సంఘటనల నివారణకుగాను అట్టి దళములను ఎక్కడకు లాగవలసియుండును. ఎలా పనిచేయు భారము స్థానిక సైనికాధికారులకే వదలబడినది. పరిణామాలలోకూడ కొద్ది సవరణలుసూచించబడినట్లు తెలియుచున్నది.

ఐక్యరాజ్య పరిశీలకుల కర్తవ్యములు పరించికూడ కొంత చర్చ జరిగినట్టు. వారి వంట సమసంఖ్యల ఇండియా, పాకిస్తాను సైనికోద్యోగులు అనుసరించవలెనని నిర్ణయించబడెను.

"ఆజాదు కాశ్మీరు సేనలు రద్దు కావు"

రావల్పిండి, జనవరి 14: ఆజాదు కాశ్మీరు ప్రభుత్వ అధ్యక్షుడు సర్దారు ఇబ్రహీం ఖాన్ "ఆజాద్" రేడియోలో ప్రసంగించుచు, తన ప్రభుత్వమున్నూ, సేనలున్నూ రద్దుకును వార్త అసత్యమనియు, ఆజాదు కాశ్మీరు రాజ్యములో ఆజాదు ప్రభుత్వము ఏలుబడి సాగించునని యును, తమ రాజ్యమునుండి ఇండియా, పాకిస్తాను సేనలు నిష్క్రమించునని యును, ఆజాదు ప్రభుత్వము కొలగించుటకు ఎవరికిని సాధ్యము కాదనియును, తాత్కాలికముగా యుద్ధవిరమణ జరిగినప్పటికిన్నీ, "ప్లెబిసైటు" పని రమణ నెత్తుటకు పాటుపడవలసినభారత మింకను తమపై కలదనియు పలికెను.

నాని నలువైపులకు పారిపోయిరి. ఒక కొండలోయ 50 అడుగులలోతు అగాధముగా నుండెను. ఈ అగాధమైన లోయ మీదుగా ఒకగట్టునుంచి ఇంకొకగట్టుగా ఆ తల్లులు బిడ్డలతోసహా మాకివళ్ళిరి. దుండగీండ్లను పోలీసు తుపాకీ సన్నీలతో పొడిచి సాగదోలిరి.

అల్లరులు జరిగిన ప్రాంతాలలో గత రాత్రి 500 మంది సోల్జర్లు మగజీరంగులతో గస్తీ తిరిగిరి.

ఈ అల్లరులను అణచి వేయుటకు బ్రిటిషు దక్షిణాఫ్రికాలోని సేనలను వేనవేలు సేను ఉపయోగించవచ్చునని, దక్షిణాఫ్రికా గవర్నరు జనరలు గిడియాను బ్రాంతువాంచీగారు అధికార మొసంగిరి.

ఇటవున్న యూరోపియనులు లేమీదకుకూడా దుండగీండ్లు దండెత్తిరాగల రహస్యమతో ఆత్మరక్షణ ని మిత్తము తుపాకులు మొదలయిన ఆయుధాలకోసం ఆయుధాలు అమ్మే సాధనాలకు లంకోపదేశములుగారచ్చి ఆయుధాలు కొనుచున్నారు. పెట్రోలుకాగ్లు విధివిరామం లేకుండా స్త్రీలను బిడ్డలను వారి సొత్తులతోసహా నేడుదయము నగరమునుండి ఖాళీగా రక్షించుటకు తీసికొని పోవుచునే యున్నవి. పోలీసుదళములు రెండుచచ్చునవి. అనగా 200 మంది స్త్రీలున్నవాలనుండి విమానమీద వచ్చిరి. మరొక రెండుదళములు వచ్చుచున్నవి. ఇంకా మరికొన్ని నౌకమీద వచ్చుచున్నవి.

ఒక భారతీయ వర్తకుడు గతరాత్రి తన షాపులో దాగుకొనియుండెను. అతడు షాపును దుండగీండ్లు 8 గంటలపేపు ముట్టడించిరి. ఆ భారతీయవర్తకుని రక్షించిరి. అతనితో పాటు ఇంకా 10 మందిని రక్షించిరి. ఇద్దరు పిల్లలు (ఏండ్లు 4 ప్రాయమున్న గలబిడ్డలను) రక్షించిరి. వారిద్దరికిగల్గితో కొట్టిసంపువల్ల గాయము తెప్పడియుండెను.

మరొకచోట 2 వేలమంది భారతీయ కాందిశీకులకు ఒక శరణ్యశిబిరమిమాపకు కూడా సాయుధులయిన ఆఫ్రికాజాతి వారిమంద [illegible] పోయినట్లుగానూ వార్తవచ్చెను.

భారతీయులు [illegible] ప్రాంతము నుండి ఒక పత్రికావిలేఖరి తిరిగి వచ్చెను. ఆ ప్రాంతంలోని ప్రతియిల్లు పొగలు [illegible] దుండగీండ్లు [illegible] కాందిశీకులకు నమ్మివోవుచున్నారని ఆ చేతితో విలేఖరి చెప్పెను.

రాజస్థాను ప్రజలకు చటేలు సందేశము

"వెనుకటి ఘనతను తిరిగి సంపాదించవలెను"

[illegible], జనవరి 15: ఈరోజుతో [illegible] నుండి [illegible] ఇండియా ఈ ప్రధాన [illegible] రాజస్థాన ప్రభుత్వమునకును, ప్రజలకును ఈ క్రింది విధముగా సందేశమిచ్చెను:

"ఈదయపూరు రాణా, ఆయన ప్రభుత్వము, రాజస్థాను ప్రజలును నాకిచ్చిన స్వాగతము, ఆతిథ్యములకు కృతజ్ఞుడను. ఇక్కడి నా రాక నాకు చిరస్మరణీయముగా నుండగలదు. మీ భవిష్యత్తుకు ఘనతయును, పౌర్య సాహసములును, స్త్రీ పురుషులు ఆత్మాభిమానమును గలిగి చరిత్రలో ఘనుని వహించును. ఉన్నతాశయములతో, ఉజ్జ్వలమైన ఆదర్శములతో మనము కృషిచేసి విశాల రాజస్థానమను అట్టి ఘనతను గల చరిత్రలో తిరిగి సాధించవచ్చును. ఈ సంక్రాంతి పర్వదినమున రాజపుతానాలోని రాజులందరు ఏకమై విశాల రాజస్థాన సామ్రాజ్యం నిర్మించుట కంగీకరించినట్లు ప్రకటించుట నా భాగ్యము. దృఢత్వము విశాలమను చుంటగా దృష్టి పంకుచితము కారాదు. కనుక రాజప్రతినిధి ప్రభుత్వములును ప్రజలును సమైక్యత కొరకు మరింత బాధ్యతతో, విశాలదృష్టితో, పరస్పర సహకారముతో, హృదయులై, నిర్మాణదృష్టి గలిగి పని చేయవలెను.

"నూతన ప్రభుత్వమును సాధ్యమైనంత శీఘ్రముగా ఏర్పాటు చేసి, అసమానతలు కలుగు, అసంతృప్తులకును, పదవులకొరకు ఆతురతతో ఎగబడుటకును అవకాశము లేకుండ చూడవలెను. ఈ మహత్తరమైన నూతన ప్రజాశాసనలోని విధానములు రూపకరణము నిర్ణయించబడు వరకును ఇక్కడి ప్రజలును, ప్రభుత్వములును ఓర్పుతో పరిపాలన సాగించి, రాగల ప్రభుత్వమునకు నిర్దుష్ట రాజ్యతంత్రమును, ఆర్థిక రాజకీయ వ్యవస్థను అందజేయ వలెనని నా విన్నపము. కొత్త ప్రభుత్వము నిర్మించు ఏర్పాటు లేమియు చేయక రాజస్థాను చరిత్రలో సుకర్మామరములతో లిఖించదగిన రోజుకొరకు సమ్రతతో, శక్తితో ఎదురు చూడవలెను.

"భాగ్యతతో కూడిన స్థానములందుండి ప్రజాజీవితములను శాసించగలిగిన వారికి ప్రత్యేకము విన్నవించుకొనుచున్నాను. ఈ మధ్య కాలములో వారి పని కష్టతరమైనదే అయినను వారు నిస్వార్థులై పని చేసినచో నూతన వ్యవస్థకొరకు గొప్పకృషి చేసినవారగుదురు. నేను విన్నపమును జాగరూకతతోను, వంశానుగతమగు ఉన్నత స్థానములందున్న ఇతరులకును కూడా చేయుచున్నాను. వారు కాలము నమర్చి మారినచో బాగుపడుదురు గాని చెడిపోరు. వెనుక పడినవారే నష్టపడుదురు. కనుక అట్టి వారందరును తమకు ప్రియతమమైన రాజస్థానము పైనను తమ మాతృదేశము పైనను తమకు గల భక్తి ప్రేమలను ఈ తరుణమునకు ఉచితమైన రీతిగా తమ ధర్మము నెరవేర్చవలెను."

బరోడా ఆగమనం

భారతి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేలుగారు, ఉదయపూరునుండి జయపురదేరి, ఒక విమానములో నేడు బరోడాకు వచ్చిరి. వారివెంట వారి కుమార్తె నుణి బెన్ పటేల్ కన్య, ఆంతరంగిక కార్యదర్శి వి. శంకర్, ఇతర సిబ్బందికలరు. బరోడా సంస్థానాధిపతి మహారాజా గైక్వాడ్, ప్రధానమంత్రి జీవరాజ్ మెహతా, గుజరాత్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు కన్యాలాల్ దేశాయి, మంత్రులు, ఇతర సంస్థానాధికారులు, విమాన కేంద్రమున పటేల్‌గారికి ఆహ్వానమెండగిరి.

విమాన కేంద్రమునుండి, కారులో బయలుదేరి, పటేలుగారు తన అనుచర వర్గముతో, పట్టణము మధ్యనుంచి రైల్వే స్టేషనుకు చేరిరి. జనం జెట్టుమంతగా కిక్కిరుసుకు ఇరుపార్శ్వములు యందునూ నిలచియున్న ప్రజానీకము జయ జయ ధ్వానములు చేసిరి. బరోడానుండి ప్రత్యేకముగా రైల్వాటుచేయబడిన రైలులో ఉదయులు దేరి బాంబాయికి వెళ్లిరి. వీరితోపాటు గుజరాత్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు కన్యాలాల్ దేశాయ్, కాంగ్రెసు కార్యదర్శి సభ్యులు, గోకులభాయ్ భట్ మొదలగువారు కూడ వచ్చియుండిరి.

బార్డోలీ ప్రజల స్వాగతం

బార్డోలీ, జనవరి 15: సాయంత్రమున నరి, సర్దార్ జీ తన అనుచరవర్గముతో బార్డోలీ రైల్వేస్టేషనులో దిగిరి. జాతీయ పతాకములతో సుందరముగా అలంకరింపబడిన స్టేషను ఆవరణలో, మహోత్సాహమైన స్వాగత మీయబడెను. స్థానిక కాంగ్రెసు, యువజనోద్యోగ నాయకులు పుష్పగుచ్ఛములు పూలదండలు అర్పించిరి. స్టేషనుకు ఇరువైపులా ప్రజలు జయ జయ ధ్వానములు చేసిరి.

రైల్వే కేంద్రమునుండి కారులో జయ జయధ్వనులతో పటేలుగారు, స్వరాజ్యాశ్రమమునకు వెళ్లిరి. వీరు బాంబాయిలో నున్నప్పుడు స్వల్పకాలమునకు, మన ఆశ్రమమునందే మకాము చేసెదరు.

డర్బాన్ ఆఫ్రికనుల రాక్షసకృత్యములు నాగరికప్రపంచ తీవ్రఖండన

మలాన్ ప్రభుత్వ రంగుజాతి నిర్మూలనా విధాన తొలిఫలితమని స్మట్స్ ప్రకటన

అమెరికా పత్రికల ఉపేక్ష: దక్షిణాఫ్రికాప్రభుత్వ వైఖరిపై బ్రిటిష్ ప్రముఖుల విమర్శ

రాంక్ ఫొంటేన్, జనవరి 15: డర్బాన్ సంక్షోభాలపై జనరల్ జాన్ స్మట్స్ నేడిక్కడ వ్యాఖ్యానంచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం అవలంబించుచూ వచ్చిన జాతివివక్షతా విధానముయొక్క యు దనుసరించిన నీతియొక్కయు ప్రథమవిషఫలితములను దక్షిణాఫ్రికా ఈనాడు అనుభవించుచున్నదని విమర్శించెను. డా॥ మలాన్ ప్రభుత్వం ఇప్పటికు అనుసరించుచున్న మార్గం అనేక తరాలవరకు ఎడతెగకుండా దుఃఖకరంగా దారితీయగలదని హెచ్చరించెను.

ప్రభుత్వం ఈనాడు రాజేస్తున్న ఈ చిన్న నిప్పుకణమే అనతికాలంలో దావానలంగా ప్రజ్వలించి భేదమంతటా వ్యాపించగలదు. అప్పుడే జేసంలో, రానున్న ఆపదలకొరకు చిహ్నాలు గోచరించుచున్నవి. డర్బాన్‌లో జరిగిన సంక్షోభాలను ఇటువంటి చిహ్నాలలో ఒకటిగా పరిగణించవలసియున్నది. యూరోపియేతరులు లేరతరాలుగా అనుభవించుచూవచ్చిన కొద్ది పాటిహక్కులను మనము అణచివేయుచున్నాము. సకాలములో మనము ఈ దుర్నిమిత్తములను పాటించి చర్యలు కొనవలెను. ప్రభుత్వ బాధ్యతతో ప్రవర్తించవలెను. యూరోపియేతరులతో మానవత్వపూరితమైన సామరస్య సంబంధములను నెలకొల్పుకొననియెడల శ్వేత జాతీయులకు సర్వనాశనం సంభవించగలదు." యునైటెడ్ పార్టీ సమావేశంలో జనరల్ స్మట్స్ ఈ ఉపన్యాసం చేసెను. స్మట్స్ ఇంకా ఇలా అన్నాడు: "జాతీయ ఐక్యత, యూరోపియ నాయకత్వంక్రింద రంగు జాతులసహకారము సాధించినసేగాని దక్షిణాఫ్రికా సౌభాగ్యవంతము కాజాలదు. కాని ప్రస్తుత ప్రభుత్వము అవలంబించుచున్న విధానం పైచెప్పిన రెండు లక్ష్యాలకు విరుద్ధంగా ఉన్నది.

తెల్లజాతివారు లేమ జన్మశత్రువులు అనే భావం నల్లజాతివారిలో కలుగనివ్వకూడదు. ప్రస్తుత ప్రభుత్వం పార్లమెంటులో చేరియులకు ప్రాతినిధ్యం రద్దుచేయుట, నైరృతి ఆఫ్రికాను కలుపుకొనుట తమ స్వపక్షబలాన్ని వృద్ధిచేసుకొనుటకే. యునైటెడ్ పార్టీ శ్వేతజాతి నాయకత్వానికి ప్రయత్నం చేస్తుంది; కాని యూరోపీయేతర జాతులతో ఆయా రంగములలో సహకారం సాధించడంకూడా మాలక్ష్యం అయిఉన్నది. రాజ్యాంగాన్ని భంగించడం, పోర్టుగాగ్ చేసిన కృషిని, యావస్తు మట్టిపాలుచేయడం ప్రస్తుత ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం అని, ఈ సంవత్సరాంతంలోగా జనరల్ ఎన్నికలు మళ్లీ జరుగుతవని జనరల్ స్మట్స్ చెప్పెను.

"మా దౌర్భాగ్యదేశానికి భగవంతుడే రక్ష"

దక్షిణాఫ్రికా అశాంతి మైకేల్ స్కాట్ ఖండన

లండన్, జనవరి 15: నైరృతి ఆఫ్రికాలోని పీటర్‌మారిట్జ్‌బర్గ్ ప్రతినిధిగా విశ్వరాజ్యసమితి పారిస్ సమావేశమునకు హాజరైన కానన్ మైకేల్ స్కాట్ దక్షిణాఫ్రికా భారతీయులపై సాగుచున్న కాండను ఖండించుచు ఈ ప్రకటన చేయుచున్నాడు: "దక్షిణాఫ్రికాలో చెలరేగిన ఈ మహాసంక్షోభాలు తమ విషఫలితములను జాతి విద్వేషమును ప్రచారము చేసినకే ప్రజలు గాని, రాజకీయవేత్తలుగాని, అనుభవించుటలేదు. పీడితులు అసహాయకులు అయిన పేదప్రజలే అనుభవించవలసివచ్చినది... కలలు మాటలల్లు [illegible] రాక్షసకృత్యములను నివారింపజాలము. మా సౌభాగ్యదేశమును భగవంతుడే రక్షించవలసినది... దక్షిణాఫ్రికాలో కొందరు వ్యక్తులైనా కిరాతకమును ప్రతిఘటించుటకు సకాలంలో [illegible] సత్యాన్ని [illegible] చేసుకొనె

జనము [illegible] వద్దనీ, ప్రదర్శనములు చేయవద్దనీ, గుజరాత్ కాంగ్రెసు కమిటీ వారు విజ్ఞప్తి చేసియున్నారు, పేదవారి ప్రజలు రైల్వే కేంద్రమువద్ద నుండిరి. సర్దార్ గారి [illegible] ఉత్సాహధ్వనులతో జయ జయ ధ్వానములు చేసిరి.

రైల్వే కేంద్రమునుండి కారులో జయ జయధ్వనులతో పటేలుగారు, స్వరాజ్యాశ్రమమునకు వెళ్లిరి. వీరు బాంబాయిలో నున్నప్పుడు స్వల్పకాలమునకు, మన ఆశ్రమమునందే మకాము చేసెదరు.

మలాన్ ప్రభుత్వ రంగుజాతి నిర్మూలనా విధాన తొలిఫలితమని స్మట్స్ ప్రకటన

అమెరికా పత్రికల ఉపేక్ష: దక్షిణాఫ్రికాప్రభుత్వ వైఖరిపై బ్రిటిష్ ప్రముఖుల విమర్శ

బ్రిటిష్ ప్రముఖుల విమర్శ

లండన్, జనవరి 15: మాజీ భారత వ్యవహారమంత్రి లార్డ్ పెథిక్ లారెన్స్ దర్బాన్ సంక్షోభములవార్త విని ఈ విధంగా అన్నాడు:

"నేటాల్‌లో జరిగిన జాతిహత్యలు నా మనస్సుకు గాఢమైన ఆవేదన కల్గించినవి. గాంధీమహాత్ముడు బ్రతికి ఉంటే ఆయన యెంతగా బాధపడుఉండేవాడోననిపిస్తోంది." తానీవార్తవిని చలించిపోయినాడని బ్రిటన్‌లోని పాకిస్తాన్ హైకమీషనర్ హబీబ్‌రహీంతల్లా చెప్పెను.

బ్రిటిష్ కార్మికపక్ష మాజీ అధ్యక్షుడైన ప్రొ॥ హెరాల్డ్ లాస్కీ ఇట్లు వ్యాఖ్యానించెను:

డా॥ మాలన్ ఆయన సహచరులు చేసిన జాతి విద్వేష ప్రచారముయొక్క పర్యవసానమే ఈ సంక్షోభాలు అని నా అభిప్రాయం. ఇటువంటి విద్వేషపూరితులైన వ్యక్తులు అధికారంలో ఉండడం [illegible] యూరోపియులకు యూనియన్ [illegible] నష్ట ఏర్పడిన అభిప్రాయం [illegible] రంగా తియారైంది."

అమెరికన్ పత్రికలలో అత్యల్ప ప్రాధాన్యం

వాషింగ్టన్, జనవరి 15: దక్షిణాఫ్రికాలో భారతీయులపై జరిగిన సాహస్యకాండవార్తలకు అమెరికన్ పత్రికలు అసలు ప్రాధాన్యమే ఇవ్వలేదు. 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక మొదటి పేజీలో ఒకమూలన అనుసంధానంలో రెండోరెండు అంసశాలకరకు వార్తను ప్రకటించింది. నీగ్రో జనాభాలో అధిక ప్రచారంగల 'బాల్టిమోర్ సన్' పత్రిక "అగాధమైన అంతరంగిక అశాంతికి ఇవి బాహ్యచిహ్నాలు" అని వ్యాఖ్యానించింది. ఇటీవలనే దక్షిణాఫ్రికాలో పర్యటించి వచ్చిన ఈ పత్రిక విశేషిని సవిస్తరంగా వ్రాసెను:

"డర్బాన్‌లోని శ్వేతజాతివారు అశాంతి ఏర్పడుతుందని భయపడుచూ వచ్చారో ఆ అశాంతే తీర్చజేసింది. నగర శ్వేతజాతివారి ప్రాణాలకు ముప్పుతెచ్చేటంతగా పరిస్థితి ఒక్కసారిగా భగ్నమగుటకు చిన్న నిప్పురవ్వ చాలు. నేనే విషయం వారికి తెలుసు. ప్రశాంతే ఘటనయిన్నూ కూడా శ్వేతజాతివారిని నిరంతరభీతి హింసించి వుండనే వున్నది.

డర్బాన్ అశాంతికి బెల్జియం విశేష ప్రాతినిధ్యం ఇచ్చినది





రాయుడుగానే స్వస్థత నిచ్చును

LITTLE'S

ORIENTAL BALM

లిటిల్స్

ఓరియంటల్ బామ్

స్త్రీ పురుషులు సమూలోగా రానికష్టము నొప్పి దారి బూయుగు టకు లిటిల్స్ ఓరియంటల్ బామ్‌కు సమానమైనది లేదు.

ఏ కుటుంబమైనను ప్రఖ్యాతిగాంచిన

ఎస్. పి. ఎస్. బ్యాలీ అండ్ కంపెనీ లిమిటెడ్.

లిటిల్స్ టిరిమంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్. మద్రాసు. బొంబాయి. కలకత్తా.

LOB/9

భార్య వంటుటకుకూడ శక్తిలేనట్లు మిక్కిలి అలసినదై యుండెను.

